క్లుప్తంగా

విజయవంతం చేయండి



తరిగొప్పుల: ఈనెల 31వ తేదీన మండలకేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. వైస్‌ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, అధికార ప్రతినిధి చిలువేరు లింగం,సర్పంచ్ దామెర ప్రభుదాస్,ఎంపీటీసీ భూక్య జుంలాల్‌నాయక్, అంకం రాజారాం, బుచ్చిరాజ్ యాదవ్, రవి, భూక్య భూలీ పాల్గొన్నారు.

నేటి నుంచి 20వ వార్డులో కంటి వెలుగు శిబిరం

జనగామ: జనగామ పట్టణం 20వ వార్డులోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో నేటి నుంచి (మంగళవారం) వచ్చే నెల 4వ తేదీ వరకు కంటి వెలుగు శిబిరం నిర్వహించడం జరుగుతందని సామాజిక ఆరోగ్య అధికారి ఎంఎం రెహమాన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారంలో శని, ఆదివారం తప్ప మిగతా ఐదు రోజుల పాటు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగడి వేలం వాయిదా

కొడకండ్ల: మండలకేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడి వేలం పాటను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి గంట శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జీపీ వద్ద నిర్వహించిన వేలం పాటకు ఒక్కరే హాజరైనందున వాయిదా వేసామని, ఆసక్తి కలిగిన వారు 31వ తేదీన వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలి

పాలకుర్తి: ఇటీవల వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల పరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు కంటి తుడుపు చర్యగా రూ.10వేల పరిహారం ఇస్తామనడం శోచనీయమన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, బిజేపి నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వర్, ప్రధాన రవి కుమార్, కడుదుల నిరంజన్‌రెడ్డి, సోమేశ్వర్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

దేవరుప్పుల: మండలంలోని కడవెండిలో తాటి చెట్టుపైనుంచి పడి పెద్ది సందీప్ అనే గీత కార్మికుడికి సోమవారం తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. ఈ విషయమై తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి పరిదుల భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి క్షతగాత్రులకు టాడీ కార్పొరేషన్ ద్వారా వైద్య ఖర్చులు సత్వరమే మంజూరు చేయించడమే గాక బాధిత కుటుంబాలకు సకాలంలో ఎక్స్‌గ్రేషియా, ప్రమాదాల నివారణ కోసం సేఫ్టీ మోకులు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని డిమాండ్ చేశారు. గర్వందుల వేణు ,ఉప్పునుంతల అయోధ్య, టీసీఎస్ అధ్యక్షులు పంతం రవి, పెద్ది రవీందర్, అశోక్, సోమయ్య. ప్రభాకర్, రమేష్. భాను శేఖర్ ఉన్నారు.

ఉద్యమకారుడి మృతి


జగపతిరావు(ఫైల్)

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కటికనేని జగపతిరావు (82) అనారోగ్యంతో ఆదివారం రాత్రి హనుమకొండ సిద్దార్థనగర్‌లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య సోమవారం ఉదయం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నాయకులు మనోజ్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, సంపత్‌రాజు, గట్టయ్య, అశోక్ పాల్, కృష్ణ తదితరులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

చిరుధాన్యాలతో ఆరోగ్యం


కొడకండ్ల: మాట్లాడుతున్న డాక్టర్ హరికృష్ణ

కొడకండ్ల: చిరు ధాన్యాల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని, ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని డాక్టర్లు హరికృష్ణ, ప్రీతి సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా సరైన పౌష్టికాహారాన్ని అందించాలని, లోపం ఉన్న పిల్లలకు పీహెచ్‌సీలో చికిత్సలు అందిస్తామన్నారు. సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి రోజు అంగన్‌వాడీ సూపరువైజర్లు కేంద్రాలను సందర్శించాలని, ప్రతి ఇంటికి ఇలాంటి కార్యక్రమాలను తీసుకెళ్లి అవగాహన పెంపొందించాలన్నారు. ఎంపీఓ శ్రీనివాస్, హెచ్‌ఎం గ్రేస్‌కేజీయారాణి, సూపర్‌వైజర్ సరళ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ సోమయ్య, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

అవగాహన అవసరం

చిల్పూరు: చిరు ధాన్యాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం చిరు ధాన్యాలు, రక్తహీనతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం బలహీనంగా ఉన్న విద్యార్థులకు, గర్భిణులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ నేరెళ్ల శైలజ, సర్పంచ్ రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ పిట్టల మహేందర్, పంచాయతీ కార్యదర్శి అజీజ్‌పాషా, అంగన్ వాడీలు కవిత పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యాన..

దేవరుప్పుల: అంతర్జాతీయ సిరి ధాన్యాల సంవత్సర ఆవశ్యతను పురస్కరించుకొని పలు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు స్నేహ, రమాదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, అన్వీర్‌నిషా, ఏఎన్ఎంలు సంపూర్ణ, శారద, అంగన్‌వాడీ టీచర్లు సవిత, సంధ్య, సులోచన పాల్గొన్నారు.

కిషోర బాలికలకు రక్త పరీక్షలు

జఫర్‌గఢ్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కిషోరబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ బల్లెపు నర్సింగరావు మాట్లాడుతూ కిషోరబాలికలు రక్త హీనత సమస్యతో బాధపడకూడదన్నారు. కిషోర బాలిరలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.అనిత, పాఠశాల హెచ్‌ఎం గణేష్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితనేలే పాల్గొన్నారు.

గూడూరు పాఠశాలలో..

పాలకుర్తి: గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పప్పులు, కూరగాయలు, పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. వైద్యులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


చిల్పూరు: అవగాహన కల్పిస్తున్న దూలమ్మ


జఫర్‌గఢ్: రక్త పరీక్ష చేస్తున్న వైద్యసిబ్బంది


లింగాలఘణపురం: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి

నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో..

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో సోమవారం చిరు ధాన్యాలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సావిత్రి, హెడ్మాస్టర్ శ్రీనివాసు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్య విరుద్ధం

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అతనిపై కేంద్రం అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీకి 30 రోజుల్లో హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఉన్నా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. రాహుల్ గాంధీ విషయంలో బీజేపీ వ్యవహారాన్ని విపక్షాలు, ప్రజాస్వామిక వాదులంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని, రానున్న రోజుల్లో బీజేపీకి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాంచంద్రం, సుదర్శన్, థామస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్మెట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులను నిర్వర్తిస్తూ మృతి చెందిన మరిళి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఎంపీడీఓ ఖాజా మైనొద్దీన్ తెలిపారు. సోమవారం రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన అనంతరం మాట్లాడుతూ తోటి ఉద్యోగులకు సహ ఉద్యోగుల సహకారాం తప్పకుండా ఉంటుందన్నారు. ఏంపీఓ అరవింద్, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి


పాలకుర్తి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సోమన్న, హమాలీలు

పాలకుర్తి: హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ పాల్‌సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 5లక్షల మంది హమాలీ కార్మికుల ఉన్నారని, 55 సంవత్సరాలు దాటిన హమాలీలకు నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. నాయకులు అంబటి సోమన్న, షేర్ సమ్మయ్య, తోట రాజు, గాదరి ఇస్తరి, కాసిం, ఒర్రె రాములు, కుమార్, కత్తుల అశోక్, ఆంజనేయులు, రమేష్, పెండ్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో స్వచ్ఛ వారోత్సవాలు


ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

జనగామ: జనగామ పట్టణం 12వ వార్డులో సోమవారం స్వచ్ఛ వారోత్సవాలను నిర్వహించారు. ఇళ్లతో పాటు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూస్తామని వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మినాగరాజు, ఆర్.పి షాహిని, బేతి వాణి, నాగ రాణి పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని వంగ సుదర్శన్ రెడ్డినగర్ గ్రామం నుంచి బచ్చన్నపేట మీదుగా జిల్లా కేంద్రం వరకు సీపీఎం నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ తెలిపారు. సోమవారం బైక్ ర్యాలీకి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరన్న హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాధుల చౌరస్తాగా మార్చకండి



దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం కూడలి ప్రాంతం సమాధుల చౌరస్తాగా మారకుండా నిలువరించాలని కలెక్టరేట్‌లో ధర్మాపురం గ్రామస్తులు సోమవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వంగాల మల్లయ్య, గండిపెల్లి యాకయ్య, దొపాటి పరుశరాములు, దొపాటి కొమురయ్య. వెంకన్న, చారి, పరుశరాములు, ఉప్పలయ్య, వంగాల చిరంజీవి , యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం 'కంటి వెలుగు'


దేవరుప్పుల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న భార్గవి

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం ఊరూరా నిర్వహిస్తున్న ఉచిత కంటివెలుగు శిబిరాలు పేదలపాలిట వరంగా బావిచాలని జెడ్పీటీసీ పల్ల భార్గవి సుందర్‌రామిరెడ్డి అన్నారు. మండలంలోని చౌడూరులో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషమ్, సర్పంచ్ ప్రమీల రంగయ్య, ఎంపీటీసీ ఆశాజ్యోతి, శిబిర వైద్యులు మనోజ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల: కంటి సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. సోమవారం నర్సింగాపురంలో సర్పంచ్ దండెంపల్లి శ్రీలతతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ సురేంద్రనాయక్, డాక్టర్ పేరం విజయ హర్షిణి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, మనోహర్, వీరన్న, ఉప్పలయ్య, యాకన్న, యాదగిరి, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిబిరం

తరిగొప్పుల: రెండో విడతలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంకుషాపూర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం సోమవారం ముగిసింది. వారంరోజులుగా కొనసాగిన కంటి వెలుగు శిబిరంలో మొత్తంగా 708 మంది కంటి పరీక్షలు నిర్వహించారు.208 మంది కంటి అద్దాలు అందజేశారు. సూపర్‌వైజర్ శ్రీనివాస్, వేణు, భాగ్యలక్ష్మి, ఏఎన్ంలు అన్నపూర్ణ, దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు రాధ, అండాలు, వినోద, ఆశా వర్కర్లు తాటికొండ సుధా, లలిత, శైనాద్ బేగం, ప్రేమలత, రేణుక పాల్గొన్నారు.

పంటలను రక్షించుకోవాలి


పంటలను పరిశీలిస్తున్న ఏఓ విద్యాకర్‌రెడ్డి

బచ్చన్నపేట: ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి పంటలను ఆశిస్తున్న కాండం తొలుచు పురుగుల నుంచి పంటలను అన్నదాతలు రక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి వరి పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వల్ల పంటలను పలు రకాల చీడపీడలు ఆశిస్తున్నాయని అన్నారు. పంటల రక్షణకు ఏఈఓల సలహాల మేరకు సంరక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ పూజ


పూజలో పాల్గొన్న హనుమాన్ మాలధారులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో హనుమాన్ మాలధారులు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ పూజ చేశారు. మాలధారణ చేసిన స్వాములు జై హనుమాన్ జై జై హనుమాన్ అనే హనుమాన్ స్మరణలతో ఆలయం హోరెత్తింది. అనంతరం ఆలయ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్, వారి కుమారులు వేదకుమార్, వినయ్‌కుమార్ హనుమాన్ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు.

గీతాంజలి హైస్కూల్ వార్షికోత్సవం


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

జనగామ: జిల్లా కేంద్రం వికాస్‌నగర్‌లోని గీతాంజలి హైస్కూల్ ఆరో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల చైర్మన్, అడ్వకేట్ ప్రసాద్ రావు మాట్లాడుతూ పట్టణ, పరిసర గ్రామాల విద్యార్థులకు అత్యున్నతమైన నాణ్యతా ప్రమాణాలతో కూడిన మెరుగైన విద్యను అందించేందుకు గీతాంజలి హైస్కూల్ స్థాపించడం జరిగిందన్నారు. కాగా, పాఠశాల ప్రిన్సిపాల్ శిల్పా రుంగ్టా 2022–23 విద్యా సంవత్సర నివేదికను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు వినయ్‌రావు, వివేక్ రావు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి


బండా ప్రకాశ్‌కు బొకే ఇస్తున్న సర్పంచ్

రఘునాథపల్లి: మండలంలోని మండలగూడెం గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సోమవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను వరంగల్ క్యాంపు కార్యాలయంలో సర్పంచ్‌తో పాటు ముదిరాజ్ నాయకులు మర్యాదపూర్వకగా కలిసి కోరారు. ఈసందర్భంగా సర్పంచ్ ఉమారాణిసత్యనారాయణ, మహిళా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షురాలు డ్యాగల దేవేంద్ర, కార్యదర్శులు పిట్టల మమత, పరుష రాజమణి, పిట్టల మంజుల, శిరీష, కవిత, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తమ విన్నపానికి ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

తెలంగాణ దేశానికే రోల్‌మోడల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణ కోసం నియోజవకర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఘన్‌పూర్ జెడ్పీటీసీ, జెడ్పీ స్టాండింగ్‌కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏప్రిల్ 12లోపు ఆత్మీయ సమ్మేళనాలను పూర్తి చేయాలని, 14న అంబేద్కర్ జయంతిని, 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో చిల్పూరు దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీలు రేఖ, జయశ్రీ, సుదర్శన్, జఫర్‌గఢ్ జెడ్పీటీసీ బేబీ, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అప్పు పుట్టలేని దుస్థితిలో సర్పంచ్‌లు'


మాట్లాడుతున్న సర్పంచ్ బుచ్చిరాజ్

తరిగొప్పుల: అప్పులు చేసి మరీ గ్రామంలో అభివృద్ధి పనులు చేశామని, చేసిన పనులకు బిల్లులు సకాలంలో మంజూరు కావడం లేదని, ఇప్పుడు గ్రామంలో ఏమైనా అభివృద్ధి పనులు చేస్తామంటే అప్పు పుట్టలేని దుస్థితిలో సర్పంచ్‌లు ఉన్నారని మండలంలోని అంకుషాపూర్ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం స్థానిక రైతు వేదిక ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతీ గ్రామంలో క్రమం తప్పకుండా మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేయాలని సంబంధితశాఖ అధికారులకు ఎంపీపీ సూచించారు. సమావేశంలో తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్, ఎంపీడీఓ జయరావు, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, పలు గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎక్కువ నిధులు పొందిన జీపీలకే అవార్డులు

- మండల సభలో సర్పంచ్‌లు


సభలో ప్రశ్నిస్తున్న సర్పంచ్


మాట్లాడుతున్న ఎంపీపీ జయశ్రీ

లింగాలఘణపురం: నిధులు ఎక్కువగా కేటాయించిన పంచాయతీల్లోనే పనులు ఎక్కువగా జరిగి జాతీయ పంచాయతీ అవార్డులు దక్కాయని, ఏ ప్రాతిపదికన నిధులు కేటాయించారని మండల సభలో సర్పంచ్‌లు విజయ్‌మనోహర్, వాణిలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీపీ చిట్ల జయశ్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల్లో నిధులు ఎక్కువగా కేటాయించిన నేలపోగుల, నెల్లుట్ల, బండ్లగూడెం గ్రామాలకే దక్కాయని, జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు జరుగలేదని, దీంతో పనులు ఎక్కువగా చేయలేక అవార్డులు రాలేదని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన పనులపై పంచాయతీ కార్యదర్శులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన విధంగా మార్కులు కేటాయించారని, అందులో ఎలాంటి పక్షపాతం లేదని అన్నారు. అశ్వరావుపల్లి ప్రధాన కాల్వ పనులు ఎప్పుడు పూర్తవుతాయని సర్పంచ్ విజయ్‌మనోహర్ ప్రశ్నించారు. అదేవిధంగా అంగన్‌వాడీ భవనాలను నిర్మించాలని చీటూరు ఎంపీటీసీ సోమలక్ష్మి, పటేల్‌గూడెం సర్పంచ్ దేవేంద్ర కోరారు. రేషన్ కార్డులకు, కార్డుల్లో పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఫణికుమార్ ప్రజాప్రతినిధులను కోరారు.

రాష్ట్రస్థాయి అవార్డులు రావాలి..

జిల్లాలో లింగాలఘణపురం మండలం అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని, ఇటీవల జాతీయ పంచాయతీ అవార్డుల్లో మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని, రాష్ట్రస్థాయి అవార్డులు రావాలని కోరుకుంటున్నానని ఎంపీపీ జయశ్రీ అన్నారు. మండలంలో రాంచంద్రగూడెంకు బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని, నాలుగు కొత్త జీపీలకు నూతన భవనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. సర్పంచ్‌లు భాస్కర్, సుగుణ, దేవేంద్ర, వాణి, శ్వేత, ఎంపీటీసీలు సిద్దు, రాజిరెడ్డి, బిక్షపతి, మాధవి, ఏపీఎం శంకరయ్య, మండల నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఏఈ శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత


విద్యార్థులతో ప్రశాంత్ దంపతులు

జఫర్‌గఢ్: టీబీతండా మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమ విద్యార్థులకు హిమ్మత్‌నగర్‌కు చెందిన యువ చైతన్య యూత్ మాజీ అధ్యక్షుడు తాటికాయల ప్రశాంత్ పెళ్లి రోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ పిల్లలను ఆదుకునే విషయంలో ప్రతి ఒక్కరూ ముందకు రావాలన్నారు. 10వ తరగతి పరీక్షలో ఆశ్రమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. ఆశ్రమ నిర్వాహకురాలు గాదె పుష్ప తదితరులు పాల్గొన్నారు.